

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# టిడ్కో చైర్మన్‌తో జనసేన నాయకులు భేటి



**కలువాయి డిసెంబర్ 25ప్రభాతవార్త** జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ,రాష్ట్ర టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌ను కలువాయి మండలం జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా మండలంలోని పార్టీకి సంబందించి పలు విషయాలను ఆయనతో చర్చించారు. అదే విధంగా నామినేటెడ్ పదవుకు సంబందించి ఆయనతో నాయకులు మాట్లాడారు. కలువాయిలో త్వరలో జరగనున్న సొసైటీ ఎన్నికల చైర్మన్,సభ్యుల ఎంపిక విషయాలను కూడా ఆజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళినట్లు జనసేన నాయకులు తెలిపారు. నాయకులు మాలేరి హరిప్రసాద్, గ్రంధి సురేష్‌బాబు, సుసర్ల శ్రీహరి, మనోహార్, వీరితోపాటు జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఉన్నారు.

## కప్పరాలతిప్ప చర్చిలో ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెలే



**బిట్రగుంట డిసెంబర్ 25 ప్రభాతవార్త:** బోగోలు మండలంకప్పరాలతిప్ప చర్చిలో బుధవారం రాత్రి కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రీస్తు బోధనలు క్రీస్తు గొప్పతనాన్ని కొనియాడుతూ ప్రతి ఒక్కరు కలిసిమెలిసి అన్యోన్యంగా ఉండాలని ఆకాంక్షించారు ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ మాలపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, సంఘ కాపరులు, గ్రామ పెద్దలు స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో పలుకార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలిరూరల్, డిసెంబర్25 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం కావలిరూరల్ మండలం లక్ష్మీపురంగ్రామంనందు పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులు మద్దలూరి రవి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వారి నివాసానికివెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. డాక్టర్ల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని కోరారు. అలాగే అదే గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులు పెద్దినేని వెంకటసుబ్బయ్య ఉత్తరక్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధుల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి




**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య సమస్యలను ఆయన పూర్తిగా తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడి వారికి సంబంధించిన సమస్యలపై ఆయన తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రధానంగా కంటి సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి తీసుకువచ్చారని, అటువంటి వారికి అవసరమైతే కంటి ఆపరేషన్లు కూడా తమ ఆధ్వర్యంలోనే ఉచితంగా చేయిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా మిగిలిన సమస్యలు ఉన్న ఈ ఆశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం కూఆ త్వరలో ఏర్పాటు చేసేలా తమవంతు చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి వృద్ధులకు సేవ చేసే అవకాశం రావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ తనయుడు ఇమ్రాన్, కోవూరు మైనార్టీ నాయకులు జమీర్, మసూద్, జహంగీర్, ముజఫర్, జుబేర్ బాషా, షాహుల్, హమీద్, రిజ్వాన్, తదితరులు ఉన్నారు.

## దువ్వూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**సంగం డిసెంబర్ 24 ప్రభాతవార్త** సంగం మండలంలో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని దువ్వూరు చర్చిని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. అలాగే అన్నారెడ్డిపాళెం, మక్తాపురం, సంగం, తరుణవాయి తదితర గ్రామాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. భక్తి గీతాలు ఆలపించారు. క్రీస్తు సందేశాన్ని అందించారు.

## అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండించాలి

### ఈ నెల 27న కావలిలో నిరసన ప్రదర్శన

**కావలి, డిసెంబర్25 ప్రభాతవార్త** పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోమ్‌మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని కావలి ప్రజాసంఘాలనేతలు డిమాండ్‌చేశారు. ఈ నెల 27వ తేదీ కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసనప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలమహానాడు, అంబేద్కర్ యువజనసంఘం, ఎమ్మార్పీయస్, బిసి ఐక్యత, సమతాసైనిక్‌దళ్, బుద్ధవిహార్, ముస్లిం మైనార్టి సంఘాలు, దూదేకుల సంఘం, పిడియస్‌యు, బిటిపి విద్యార్థి సంఘాలు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్‌పార్టీ, సిపిఐఎమ్ఎల్ పార్టీలు, విరసం, జనప్రకాషిణి, ఉపాధ్యాయసంఘాలు, తదితరులు ఉమ్మడిగా తీసుకున్న ఈ నిరసన కార్యక్రమానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. బుధవారం జరిగిన మాలమహానాడు నాయకుడు ఆనంద్, బిసి ఐక్యతానాయకులు వరప్రసాద్, మోహన్, సమతాసైనిక్‌దళ్ నాయకులు సుందర్, ఉదయభాస్కర్, జమ్ములపాలెం మాజీ సర్పంచ్ మాధవరావు, వామపక్షనాయకులు పసుపులేటి పెంచయ్య, కె.నాగరాజు, కరవది భాస్కర్, ముస్లిం మైనార్టి నాయకులు షేక్.జిలానీ, సిరాజ్, దూదేకులసంఘం నాయకులు చాన్‌బాషా, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 3000 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 71.983 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 1550, కండలేరు వరద కాలువకు1200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.759 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో నారాయణ



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** నగర పరిధిలోని యనమలవారిదిన్నె, బట్వాడిపాలెం, కాపాడిపాలెంలతో పాటు పలుచర్చిలలో బుధవారం రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోకానికి ఆద్యప్రాయుడన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడే విధంగా చూడాలని ఏసుప్రభువుని కోరుకోవడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడే విధంగా చూడాలని ఏసుప్రభువుని కోరుకోవడం జరిగిందని, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా నగరంలోని 13వ డివిజన్ పరిధిలోని యనమలవారిదిన్నె ప్రాంతంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు. అనంతరంఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక పాఠశాలను మూసివేయడం జరిగిందన్నారు. దీని వలన అనేక పేదవిద్యార్థులు విద్యకు దూరం అవుతారని అన్నారు .2014-2019 మధ్య కాలంలో వీఆర్ హైస్కూల్ లో మిద్దెపైన జూనియర్ కాలేజీని, మున్సిపాల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, అందులో జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులకు రెసిడెన్షియల్ హాస్టల్ పెట్టామన్నారు. దాదాపు 300 మంది విద్యార్థులకు ఉచితంగా ఐఐటీ కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎంతో మంది విద్యార్థుల ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరిగి కోలుకున్న తరువాత సంక్షేమ కార్యక్రమాలు మరింతగా చేస్తామన్నారు.

# ప్రేమ, శాంతి, క్షమాగుణంవంటి విలువలను అనుసరిద్దాం

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి




**కావలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ఏసుక్రీస్తు తెలిపిన ప్రేమ, శాంతి, క్షమాగుణంవంటి విలువలను అందరం అనుసరిద్దామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి క్రైస్తవసోదరులకు పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని కచ్చేరిమిట్టలోగల సదరన్ తెలుగుబాప్టిస్ట్ చర్చి, వెంగళరావునగర్‌లోని అపోస్తులుల ఆశీర్వాదమందిరం, షాలేము క్రైస్తవ ప్రార్ధనామందిరం, తుఫాన్‌నగర్‌లోని షారోను బాప్టిస్ట్‌చర్చి, ఉదయగిరి బ్రిడ్జి సమీపంలోని తెలుగు బాప్టిస్ట్‌చర్చి, ఏబియం కాంపౌండ్‌లోని జోలాయిస్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్‌చర్చి, కచ్చేరిమిట్టలోని చర్చిఆఫ్‌క్రైస్ట్, తుఫాన్‌నగర్‌లోని క్రైస్తవ సంఘం తదితర చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ఏసుక్రీస్తు బోధించిన సమానత్వం, సోదరభావంవంటి విలువలు ఆచరిస్తూ ముందుకు వెళదామన్నారు. ప్రపంచ మానవాళికి అత్యుత్తమ జీవనమార్గాన్ని చూపించి దైవకుమారుడిగా ఏసుక్రీస్తు ఆరాధించబడుతున్నారని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిష్టియన్ సోదరులు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగదినమన్నారు. ప్రేమమార్గంలో ఎవరిమనసునైనా జయించవచ్చునని తన జీవితంద్వారా నిరూపించిన ఏసుక్రీస్తు అన్నారు. ఆయన మార్గంలో నడుస్తూ సాటిమనిషికి మేలుచేయడమే మనముందున్న కర్తవ్యమన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగగుణాలను అలవాటుచేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామన్నారు. సర్వమానవాళికి మేలుకలగాలని ప్రభువును ప్రార్థిద్దామన్నారు. రెవరెండ్ పాస్టర్ పిఎబిసి డైరక్టర్ జిడిడి దివాకర్, జమునరాణి దంపతులు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పాడేటి థామస్, భరత్‌కుమార్, నాగరాజు, జయపాల్, న్యాయవాది ప్రసాదరెడ్డి, కుందుర్తి కిరణ్‌కుమార్ (చిట్టి), మస్తాన్, ఏగూరి చంద్రశేఖర్, క్రిష్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉదయగిరిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు




**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఉదయగిరి సీఐ వెంకటరావు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 230 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హజారు పరుస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచి విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేస్తున్న సదరు నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉద్దేశంతో చర్యలు తీసుకున్నామన్నారు. ఉదయగిరి సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసరావు ఒక టీమ్‌ను ఏర్పాటు చేసుకుని గస్తీ తిరుగుతున్నట్లు ఆయనతెలిపారు. ఉదయగిరి సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల ప్రజలందరూ గంజాయి లాంటి మత్తు పదార్థాల గురించి సమాచారం ఉన్నచో మాకు సమాచారం అందించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పాయి జయంతి



**చేజర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్లలలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బీహారి వాజ్‌పాయి శత జయంతి వేడుకలను మండల బిజెపి నాయకుల కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని అటల్‌భీహారి వాజ్‌పాయి దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటు వారికి అంజలి ఘటించి కేకు కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు మండల అద్యక్షులు గుండా విజయబాస్కర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, కిసాన్‌మోర్చ రాష్ట్ర సీనియర్ నాయకులు కుంకు బాలయ్యనాయుడు ,సంఘధర్మ జాగరణ సభ్యులు కూరపాటి కృష్ణారెడ్డి ,ఓర్సు పెంచలయ్య, ఈ ఎంసి జగ్గారెడ్డి ,ఆముదం యానాదిరెడ్డి,బూత్ కమీటి అద్యక్షులు పాల్గోన్నారు.

# శేషయ్య పై అక్రమ కేసు బనాయించిన ఎవ్వరినీ వదిలిపెట్టం

## మాజీ మంత్రి కాకాణి






**వెంకటాచలం,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** శేషయ్య పై అక్రమ కేసు బనాయించి అరెస్టు చేసి జైలుకు పంపిన సి.ఐ,అందుకు సహకరించిన ఆర్.ఐ పై చర్యలు తప్పవని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాడు. బుధవారం వెంకటాచలం శేషయ్య కుటుంబ సభ్యులను కాకాణి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు మాసాలలో వై.యస్సార్సీపీకి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయటం దుర్మార్గం అన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులను ఎవ్వరినీ వదిలిపెట్టి ప్రసక్తే లేదని, తిరిగా విరిపై మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. జిల్లాలో అవినీతి అక్రమాలకు వెంకటాచలం పోలీసు స్టేషన్ కేరాఫ్ అడ్రసుగా మారిందన్నారు. జాతీయ రహదారి పై వాహనాలు వెళ్ళి పరిస్థితి లేదన్నారు. జిల్లా లో పోలీసు వ్యవస్థ పనిచేస్తుందా లేదా అన్నది అర్థం కావటంలేదన్నారు. ఏ స్టేషన్‌కు వాళ్లే ఎస్పీ గా వ్యవహరిస్తున్నారన్నారు. వెంకటాచలం పోలీసు స్టేషన్లో జరిగే అవినీతి, అక్రమాల పై నేనే స్వయంగా డిఎస్పీ ని కలిసి వివరించడం జరిగిందన్నారు. శేషయ్య కుటుంబ సభ్యులు ఏ విధంగా భాధపడ్డారో అంతకు పదింతలు భాదపడే రోజులు వాళ్ళకు తప్పవన్నారు. శేషయ్య కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనుపూరు కోదండ రామిరెడ్డి మండల కన్వీనర్ మోహన్ నాయుడు దాసరి భాస్కర్ గౌడ్ మండలం లోని వైసీపీ సర్పంచులు, ఎంపిటీసులు సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న జరగబోవు కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ర్యాలీని జయప్రదం చేయాలి



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ఈనెల 27న ర్యాలీని జయప్రదం చేయాలని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచనలతో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27న నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో ఉదయం 10గంటలకు ప్రజలపై విద్యుత్ ఛార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉదయగిరి బస్టాండ్ నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం, అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగును. ప్రతి ఒక్కరూ ఉదయగిరిలో జరిగే కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాల్సిందిగా ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోరారు.

## జనసేనకు రాష్ట్ర కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు



**నెల్లూరు,డిసెంబరు25 ప్రభాతవార్త-విద్య :** జనసేన పార్టీకి తమ అసోషియేషన్ పూర్తి మద్దతును ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు టీచర్స్ వెలే ఫర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ జి.శివ, అమ్మిశెట్టి హాజరతయ్య ,కత్తిశ్రీనివాసులు, పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్దానిక గోమతినగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయానికి విచ్చేసి ఆ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో మర్యాధపూర్వకంగా బేటీ అయ్యారు. ఈ సందర్బంగా సభ్యులు మాట్లాడుతు డిప్యూటీ సిఎం ,జనసేసాని పవన్ కళ్యాణ్ పాలనా దక్ష్యత,నాయకత్వ లక్షణాలు తమనెంతో ఆకర్షించాయన్నారు. రాబోవు రోజుల్లో జనసేన పార్టీకి అండగా ఉండా మని వారు హామీ ఇచ్చారు. అనంతరం గునుకుల కిషోర్ మాట్లాడుతు కాపు టీచర్స్ సభ్యులు తమకు మద్దతు తెలపటం సంతోషంగా ఉందన్నారు. టీచర్స్ సమస్యల సాధనకు తమ వంతు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శశిధర్, వెంకటేశ్వర్లు ,పెంచలయ్య, అంకారావు, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జన్మదినం సందర్భంగా దుర్గంపల్లి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుర్గంపల్లి గ్రామంలో క్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈ ప్రార్ధనలలో మన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మన ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ డిసెంబర్ 25న క్రిస్టియన్ సోదరులు క్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. సంఘ పెద్దల ఆహ్వానం మేరకు ప్రార్ధనలో పాల్గొనడం జరిగిందన్నారు. ఏసుక్రీస్తు భూమిపై ఉన్న ప్రజలను రక్షించేందుకు జన్మించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఒకే ఒక పండుగ క్రిస్మస్ అని కొనియాడారు. అదే విధంగా ఈ దుర్గంపల్లిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డిలు కృషి చేస్తున్నారని అన్నారు. దుర్గంపల్లి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందితే ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు కూడా అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని క్రీస్తును ప్రార్ధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు రంతుజాని, నారాయణ, సురేష్, వెంకటేష్, చిన్న గ్రామస్తులు రమణయ్య, శివ, కళ్యాణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దుప్పట్లు, చీరలు వితరణ



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం :** బీజేపీ గిరిజన మోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షులు చచ్చల ప్రసాద్ ఆధ్వర్యంలో బారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి వేడుకలను నగరంలోని వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20 కుటుంబాల చల్లా యానాదులకు ఎన్‌సీ పెంచలయ్య, మారుబోయిన శ్రీనివాసులు అందించిన ఆర్ధిక సహాయంతో పురుషులకు దుప్పట్లు, స్త్రీలకు చీరలు అందించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నేతలు అటల్ బిహారి వాజ్‌పేయి నేతృత్వంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు గిరిజనులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దర్మాసనం వెంకటేష్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ నాయుడు, మహిళామోర్చా గంటా విజయశ్రీ, మద్దు భాస్కర్ వెలుపుల సుబ్బాఆవు, గంగపత్నం శ్రీనివాసులు, ముని సురేష్, మైనార్టీ మోర్చా భాషా బాయి, 11వ నెంబర్ బూత్ కమిటీ అధ్యక్షులు జువ్వలపాటి ఆకాష్, చిన్న గిరిజనులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చేజర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో పలు గ్రామాలలో క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా యనమదల ,మడపల్లి , చేజర్ల, ఆదూరుపల్లి,గొల్లపల్లి,పుట్టుపల్లి, తూర్పు కంభంపాడు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మడపల్లి గ్రామంలో ఫాదర్ క్రాంతి ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించి సుఖ సంతోషాలతో జీవించాలని సూచించారు. అలాగే శాంతి దయ ప్రేమ మంచితనం మంచి మార్గంలో నడిచే విధంగా అందరూ ఉండాలని తెలియజేశారు. ప్రార్దన మందిరంలో క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరి నొకరు తెలుపుకున్నారు.

## సమాధి యశోదమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్25 ప్రభాతవార్త :** కావలి పట్టణం పుల్లారెడ్డినగర్‌కు చెందిన సమాధి కృష్ణ తల్లి యశోదమ్మ ఉత్తరక్రియల్లో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తంచేశారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా తప్పదు



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** ద్విచక్ర వాహన చోదకులు వాహనం నడిపే సమయంలో మద్యం సేవిస్తే అటువంటి వారికి భారీ జరిమానా తప్పదని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. కోవూరు ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిని దృష్టిలో పెట్టుకుని ద్విచక్ర వాహన చోదకులు ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే అటువంటి వారికి భారీ జరిమానా తప్పదని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు. మద్యం సేవించడం వలన వారికి ఆరోగ్య సమస్యలతో పాటు ఇటువంటి జరిమానాలు కూడా ధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఉలవపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఏసుప్రభు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ పండుగను ఉలవపాడు మండలంలో క్రైస్తవులు ఆనందోత్సవాలతో జరుపుకు న్నారు. చర్చిలలో సందడి వాతావరణం కనిపించింది. మిరుమిట్లు గొలుపే విద్యుత్ కాంతులల్లో చర్చిలు వెలుగుతు న్నాయి. మండలంలో ప్రతి చర్చిలో సందడి వాతావరణంలో ప్రత్యేక ప్రార్ధనలు, ఆరాధనలతో బుధవారం చర్చిలు కిటకిట లాడాయి. చిన్నారులు శాంతా క్లాజ్ వేషధారణలతో ఆకట్టుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే ప్రార్దనలు ప్రారంభించారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేశారు.

## సామాజిక సేవలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంది



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** ప్రస్తుతం చలికాలం ప్రారంభం అయిన ఈ నేపథ్యంలో అనాథాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమవంతుగా ఏదైనా చేయాలనే మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ తనయుడు ఇమ్రాన్ ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధుల ఆశ్రమంలో బుధవారం వారు 100 మందికి పైగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనడం వలన ఎంతో ఆత్మ సంతృప్తి ఉందన్నారు. వృద్ధులను తమ బిడ్డలుగా భావించి వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ఈ ఆశ్రమ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినంది స్తున్నా మన్నారు. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను తమవంతుగా తాము తరచుగా చేస్తూనే ఉన్నామ న్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఇమ్రాన్‌ను అభినందిస్తు న్నామ న్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మైనార్టీ నాయకులు జమీర్, మసూద్, జహంగీర్, ముజఫర్, జుబేర్ బాషా, షాహుల్, హమీద్, రిజ్వాన్, తదితరులు ఉన్నారు.

# నగరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

































ఫోటోలు : నంద మాల్యాద్రి

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో వాడవాడలా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు.ఇందులో భాగంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి క్రిస్మస్ పుర్వదినాన్ని ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని స్దానిక లెమెన్స్ ఇవా ంజెలికల్ పెలోషిప్ ప్రార్దన మంది రంలోను క్రిస్మస్ వేడుకలు పాస్టర్ జయ రావు ఘనంగా నిర్వహించారు. యువత క్రిస్మస్ పాటలను ఆలపించారు. అనంతరం ప్రత్యేక ప్రార్దనలు చేశారు. పాస్టర్ జయరావు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. నశించిన వాటిని వేదిక రక్షించుటకు యేసు ఈ లోకానికి వచ్చారన్నారు. యేసు క్రీస్తు పుట్టుక ఈ లోకానికి సువార్తమానమని తెలిపారు. ఈక్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నైతిక విలువలకు కట్టుబడిన మహానేత వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో బిజెపి నేతలు



**కావలి, డిసెంబర్25 ప్రభాతవార్త :** నైతికవిలువలకు కట్టుబడి ప్రధానిపదవిని కూడా వదులుకున్న గొప్ప మహానేత అటల్ బీహారీ వాజ్‌పేయి అని బిజెపి నేతలు కొనియాడారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా భారత ప్రధాని నరేంద్రమోడి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. జాతీయ సుపరిపాలనాదినోత్స వ సందర్భంగా బిజెపి కావలిపట్టణశాఖ ఆధ్వర్యంలో బుధవారం భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఆయన అవార్డు తీసుకున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే రహదారులు ముఖ్యమని భావించి దేశంలో స్వర్ణచతుర్భుజి రహదారులకు ఆయన రూపకల్పన చేశారన్నారు. ఆయన ప్రధానిగా చేసిన సేవలు కొనియాడారు. కేంద్రంలో మొట్టమొదటిసారిగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేసిన ఘనత ఆయనదేనన్నారు. కమలదళంలో కాంతులీనిన కర్మయోగి భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పేయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, అంచిపాక కమల, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పరుసు వెంకటేశ్వర్లు, వింత రంగారెడ్డి, పూనూరు మాధవిరెడ్డి, పాతపాటి రమణారెడ్డి, ప్రముఖ వస్త్రవ్యాపారి జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, వల్లపు తిరుపతయ్య, ముంగమూరు వెంకటరెడ్డి, పందివెంకట సాయిమేఘనాథ్, దేవాండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్, రంగనాథ్‌సింగ్, పాదర్తి సుబ్బారావు, మట్టా మల్లికార్జున, సుధాకర్, చక్క మురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజపేయి శత జయంతి వేడుకలు



**దుత్తలూరు,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని,భారతీయ జనతా పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు,భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా మం డలంలోని నర్రవాడ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు చుండి హరిగోపాల్‌రెడ్డి ఆధ్వ ర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజపేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నేతలు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చుండి హరిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా భారతావని ఉనికి ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నేత వాజపేయ్ అని అన్నారు.గ్రామీణ సడక్ యోజన,సర్వశిక్ష అభియాన్ వంటి పథకాలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు.ఈ కార్యక్రమములో కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రినాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లెక్కల వెంకట్‌రెడ్డి,మండల ధర్మజాగరణ ప్రముఖ్ పెసల కృష్ణ, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జననానికి ప్రతీక



**వరికుంటపాడు,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జననానికి ప్రతీకగా ప్రపంచంలో కోట్లాది మంది జరుపుకునే పండుగ అని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మండలంలోని కనియంపాడు గ్రామంలో ఉన్న కవనెంట్ చర్చి,ఈసిఐ చర్చి ల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ పాల్గొని,క్రిస్టియన్ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయా చర్చిల్లో ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.దైవజనులు ప్రేమానందం,కిరణ్‌పాల్ లు క్రిస్తు జననం పై సందేశాలను తెలియజేశారు.యేసు క్రీస్తు ప్రపంచానికి శాంతిని బోధించారని,ప్రేమను చూపించారని భోధనలు చేశారు.ఈ కార్యక్రమములో స్థానికులు కొండెపోగు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కోవూరు, డిసెంబరు25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రధాన చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు మండల కేంద్రంలో ఉన్న శారా బిలాక్ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య సాగర్ మాట్లాడుతూ క్రీసు జననం లోకానికి ఎంతో ఆదర్శనీయమన్నారు. పాపులరు రక్షించేందుకే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని ఆయన వివరించారు. ఆయన రాక త్వరలో రానున్నందని ఆయన అడుగుజాడల్లో నడుచుకొనేందుకు ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుచుకోవాలన్నారు. అర్థరాత్రి నుంచి పలు చర్చిల్లో యువతీయువకులు క్రీస్తు పుట్టుక గురించి గీతాల రూపంలో చెప్పారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వివిధ ప్రదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులు ఒక్క దగ్గర చేరి పండుగను ఎంతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ డి. రాజేష్, చైర్మన్ రత్నానందరావు , కార్యదర్శి మోహన్ , కోశాధికారి కుమార్, చర్చి సభ్యులు ఉన్నారు.

## బత్తినవారిపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**వింజమూరు, డిసెంబర్25,ప్రభాతవార్త:** వింజ మూరు మండలం చాకలికొండ పంచాయతీ పరిధి లోని బత్తినవారిపల్లిలో చాకలికొండ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బందితో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గత కొద్దిరోజులుగా బత్తినవారిపల్లిలో జ్వరాలతో ఇబ్బందులు పడుతు న్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా స్పంది ంచిన వైద్య, ఆరోగ్య సిబ్బంది వెంటనే ఆ ప్రాంత ంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరపీ డితులకు రక్తపరిక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించారు. చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెండురోజుల నుండి గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించి అవసరమైన వారికి రక్త పరిక్షలు నిర్వహించి ఇంజక్షన్‌లు, మందులు ఉచితంగా అందించారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ వైరల్ జ్వరాలు వస్తున్నందున జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సూచనల మేరకు శిబిరాన్ని నిర్వహించి జ్వర పీడితులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటరెడ్డి, గురవయ్య, మల్లిఖార్జున, ఎఎన్ఎంలు , ఆశావాలంటీర్లు , సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు



**మర్రిపాడు, డిసెంబర్25,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో పలు చర్చి ల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ వేడుకల్లో వైసిపి మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు తల్లి మాజీ సర్పంచ్ రత్నమ్మతో కలిసి ప్రార్ధనలు నిర్వహజంచారు. చర్చికి అధికసంఖ్యలో పాల్గొన్న స్థానిక క్రైస్తవ సోదరులకు పాస్టర్లు నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈసందర్భంగా ఏసుప్రతిమను చర్చి ఆవరణలో క్రైస్తవ సోదరులకు తెలియజేస్తూ ప్రత్యేక గీతలు ఆలపించారు. అనంతరం కేక్‌కట్‌చేసి చిన్నారులకు పంచిపెట్టి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## రైలు డీకొని గుర్తు తెలియని మహిళ మృతి

**బిట్రగుంట డిసెంబర్ 25 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట – అల్లూరు రోడ్ రైల్వే స్టేషన్ ల మద్య గుర్తు తెలియని మహిళా మృతదేహం మంగళవారం రాత్రి కనుగొన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.సుమారు 30-35 సం వయస్సు కలిగిన మహిళా మృతదేహము ఎగువ లైన్ లో వెళ్ళు గుర్తు తెలియని రైలు నుండి ప్రమాదవశాత్తు జారి పడుట వలన కలిగిన గాయములకు మృతురాలు మరణించి ఉండవచ్చునని కావలి .జీఆర్‌పి ఎస్సై రమాదేవి తెలిపినారు. మృతురాలు గోధుమ రంగు టాప్, బులుగు తెలుపు రంగుల చున్ని, బులుగు, తెలుపు, ఆరంజ్ రంగులతో కూడిన ప్యాంటు దరించి ఉన్నది. మృతురాలు చామన చాయ రంగులో ఉన్నది. మృతదేహం ను కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని, వీఆర్సీ సెంటర్ ముత్తుకూరు బస్టాండ్, పత్తే ఖాన్ పేట, మూలాపేటలలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ముత్తుకూరు బస్టాండ్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు చిలకాపటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మరపురాని నేత, మహా నాయకుడు అటల్ బిహారి వాజ్‌పేయి అన్నారు. ఆయన అద్భుతమైన నాయకత్వంతో భారతదేశాన్ని గర్వించే దేశంగా మార్చారని కొనియాడారు. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా కవి, పాత్రికేయుడిగా కూడా తన ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. చదువుకునే రోజుల్లోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి, అక్కడి నుంచి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారని, అద్భుతమైన వక్తగా ప్రజల మనసులు గెలుచుకున్న ఆయన ప్రత్యర్ధి పార్టీలు కూడా అభిమానించేవారన్నారు. అణుపరీక్షలతో భారతదేశ ఖ్యాతిని నిలిపిన నాయకుడు అటల్‌జీ 1998లో రెండో సారి ప్రధానమంత్రి అయిన తర్వాత, ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తూ అణుపరీక్షలు నిర్వహించి అత్యంత గోప్యంగా విజయవంతంగా చేపట్టిన ఈ అణు పరీక్షలతో భారతదేశం అణ్వాయుధ దేశాల జాబితాలో చోటు దక్కిందన్నారు. ఈ ఘన కార్యంతో భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గౌరవం పెరిగిందన్నారు. 1977 లో విదేశాంగ మంత్రిగా ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఇది భారతీయ భాషకు గౌరవాన్ని చాటిచెప్పే కీలక ఘట్టమన్నారు. ఆయనకు 1992లో పద్మవిభూషణ్ అవార్డు, 2015 లో భారతరత్న అవార్డు, 2018 ఆగష్టు 16న, 93 సంవత్సరాల వయసులో ఆయన కన్నుమూశారు. కానీ, ఆయన ఆశయాలు, నాయకత్వం ఎప్పటికి భారతదేశానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మసునూరు సుబ్బారావు, బీజేపీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయశ్రీ, కిరణ్, సత్యనారాయణ, అలాగారాజా, హరి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయం నందు వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బాలాజీ నగర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయం నందు అటల్ బిహారి వాజ్‌పేయిశత జయంతి ఉత్స వాలు ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల రోశయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్‌పేయి అద్భుత వ్యక్తిత్వం వినయ శ్రీలత గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఆయన లక్నో నుండి ఐదు సార్లు పార్లమెంట్‌కి ఎన్నికైన వ్యక్తి అతను పార్లమెంట్‌లో దేశం కోసం ప్రజల కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. ప్రతి ఒక్కరూ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు చల్లా సుబ్బరత్నం, వాల్మీకి జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు లో క్రిస్మస్ వేడుకలు

**బిట్రగుంట డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బోగోలు, విశ్వనాధరావుపేట పంచాయతీలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలలో మంగళవారం అర్ధరాత్రి నుండి ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పలు ప్రార్ధనామందిరాలలో అన్నదానం, వస్త్రధానం నిర్వహించారు.

## వింజమూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వింజమూరు, డిసెంబర్25,ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో బుధవారం క్రిస మ్స్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపు కున్నారు.ఏసుక్రీస్తు జన్మదినాన్ని భక్తిశ్ర ద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు బోధ నలు క్రైస్తవ సోదరులకు బోధించారు. ప్రేమ, త్యాగానికి ప్రతీక అయిన ఏసుక్రీస్తు బోధనలు ఆచరనీయమన్నారు.ప్రేమ , శాంతి, దయ గుణాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ గుణాన్ని కలిగి ఉండాలన్నారు. ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ శాంతిమార్గాన్ని అనుసరించడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. వింజమూరులోని ఫెలిడెల్ఫియా ప్రార్ధనా మందిరం, సియోన్ ప్రార్ధనా మందిరం , పరిశుద్ధాత్మ మంది రంలో ప్రార్ధనలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఫెలిడెల్ఫియా పాస్టర్ దేవిడ్, సియోన్ ప్రార్ధనా మందిరం పాస్టర్ డానియల్ , పరిశుద్ధాత్మ మందిరం పాస్టర్ ఏసుదాసు , పాస్టర్ బాలసుందరంలు ,క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వరికుంటపాడు,డిసెంబర్25,ప్రభాతవార్త:** మండలంలోని గువ్వాడి ,వరికుంటపాడు, తూర్పుబోయమడుగుల, విరువూరు, తూర్పు చెన్నంపల్లి, పెద్దిరెడ్డిపల్లి, కాంచె రువు, రామాపురం, తిమ్మారెడ్డిపల్లి, తూర్పు రొంపిదొడ్ల ,కనియంపాడు, కృష్ణం రాజుపల్లి ,వేంపాడు,జడదేవి,నార్తు కొండాయపాళెం, తోటలచెరువుపల్లి గ్రామాల్లోని ప్రార్ధన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ప్రార్ధనా మందిరాల్లో క్రిస్తు జననాన్ని తెలియజేస్తు సంఘాల పాస్టర్ లు సందేశాలతో ,గీతాలపాలనలతో ,ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా మండలంలోని జంగంరెడ్డిపల్లి ప్రార్ధన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వరికుంటపాడు టిడిపి నేతలు పాల్గొని క్రైస్తవ సోదర,సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపి,మిఠాయిలు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ దేవానందం క్రీస్తు జననం పై వాక్య పరిచరణ చేశారు.ప్రేమ మార్గంలో ఎవరి మనస్సునైన జయించవచ్చుని తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయాడమే మన ముందు ఉన్న కర్తవ్యం అని అన్నారు.ప్రేమ,కరుణ, సహనం, దయ.త్యాగగుణాలను అలవాటు చేసుకొని జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలని పాస్టర్ సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఎస్టీ కార్పోరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ.టిడిపి నేతలు పోద మాధవ్‌రావు,అంద్ర శివరామిరెడ్డి,లింగం మాలకొండయ్య,షేక్ పీరయ్య,అల్లూరి రామరాజు,కొండిపోగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రం లో బట్టలు పంపిణ



**బిట్రగుంట డిసెంబర్ 25 ప్రభాతవార్త:** బోగోలు మండలం అల్లిమడుగు సంఘం చెందిన రాష్ట్ర గిరిజన జె ఎ సి ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు తన తల్లిగారైన సముద్రాల లక్ష్మమ్మ గారి జ్ఞాపకార్ధం భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం లో బుధవారం అనాధలకు భోజనం బట్టలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సముద్రాల లక్ష్మమ్మ మనవడు తమ్మిశెట్టి హరిబాబు మాట్లాడుతూ తన అమ్మమ్మగారి జ్ఞాపకార్థం ఆదరణకేంద్రానికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పిల్లలు బాగ చదువుకొని ప్రయోజకులు కావాలని తెలిపారు,కెనడాలో ఉంటున్న సముద్రాల లక్ష్మమ్మ ముని మనవడు అరవింద్ తన మొదటి జీతంతో ఆదరణకేంద్రంలో పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్,రాంబాబు మేరి,రాశి సెల్వి,ఏసోబు, విజయ్,ప్రభుసాయి, జగదీశ్ తదితరులు పోల్గొన్నారు

## బోగోలు లో వాజపేయి జయంతి



**బిట్రగుంట డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లోని బిజెపి కార్యాలయం లో బుధవారం మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బీహార్ వాజపేయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## గ్రహణం మొర్రి బాధితులకు ఉచిత శస్త్రచికిత్స శిభిరం

**బిట్రగుంట డిసెంబర్ 25 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట గ్రామంలోని అవార్డు స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి బాధితులకు ఉచితంగా ఆపేరేషన్లు నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు గోవా బాలశైలజ తెలిపారు. ఇందుకోసం ఈ నెల 29వ తేదీ విశ్వనాధరావుపేట, బిట్రగుంట లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇందులో ఎంపికఅయినవారికి జనవరి 11 నుండి 20వ తేదీ వరకు కృష్ణా జిల్లా గన్నవరం లోని డాక్టర్ పిన్నమనేని సిద్దార్ధ ఇనిస్టూట్ అఫ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్ నందు సంస్థ స్వంత ఖర్చులతో ఆపరేషన్ లు నిర్వహిస్తామని కావున ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అంతరాష్ట్ర మద్యం పట్టివేత



**మర్రిపాడు, డిసెంబర్25,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద బుధవారం ఉదయగిరి ఎక్సైజ్ సిఐ లక్ష్మణ్‌స్వామి 37అంతరాష్ట్ర ఫుల్ మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దుత్తలూరు, బద్వేల్ రహదారిపై టోల్‌ప్లాజా సమీపంలో ఉదయగిరి ఎక్సైజ్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా బెంగుళూరు నుంచి దుత్తలూరువైపు వస్తున్న ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీలో సీతారామపురం మండలం జంగాలవారిపల్లికి చెందిన శ్రీనివాసులురెడ్డి అనే వ్యక్తినుంచి మిలిటరీ క్యాంటీన్‌కు సంబంధించిన 37ఫుల్ మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు శ్రీనివాసులురెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఉదయగిరి ఎక్సైజ్ సిఐ తెలిపారు.

## కోడిపందేల స్థావరాలపై రూరల్‌పోలీసుల దాడులు



**కావలి, డిసెంబర్25 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామ శివారుప్రాంతాల్లో కోడిపందేలపై కావలి రూరల్‌పోలీసులు బుధవారం ఆకస్మికదాడులు నిర్వహించారు. రూరల్ సిఐ రాజేశ్వరరావు ఉత్తర్వులమేరకు ఎస్ఐ తిరుమలరెడ్డి, పోలీసుసిబ్బంది ఈ దాడులుచేశారు. ఈ దాడుల్లో 5మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని 5,600ల రూపాయల నగదును, 3 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రాజేశ్వరరావు మాట్లాడారు. రూరల్ మండలంలో ఎక్కడైనా గ్రామాల్లో పేకాట, కోడిపందేలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ఆయన కోరారు.

## అదాని పాఠశాలలో ఘనం గా క్రిస్మస్ వేడుకలు




**ముత్తుకూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** అదాని వరల్డ్ స్కూల్ క్రిస్మస్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా మిశ్ర మాట్లాడుతూ విద్యార్థులలో కులమత రహిత భక్తి భావం కలగాలి అని, సమైక్య భావనతో విద్యార్థులు మెలగాలని పాఠశాలలో ప్రతి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుతామని తెలియజేస్తూ, ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పాఠశాల వేదికపై నృత్యాలు, నాటికలు అద్భుతంగా ప్రదర్శించారని అలాగే విద్యార్థులు పండుగ సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా పేదలకు నిత్యావసర వస్తువులు పాఠశాల కు తెచ్చి ఇచ్చారని ఈ వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం జనహిత వాత్సల్య అనాధ శరణాలయం వారికి అందించడం జరిగింది ఇందులో అదాని సైనిక్ ఆరవ తరగతి విద్యార్థులు పాఠశాల విద్యార్థి బృందం తరపున నాయకత్వం వహించి, సేకరించారని తెలియజేశారు. ఈ విధంగా చేయడం ద్వారా విద్యార్థులలో సేవాభావం పెరుగుతుందని తెలియజేశారు. భక్తి భావంతో చేసే సేవ కార్యక్రమాలు విద్యార్థులలో సరైన సమైక్యతాభావనను కలుగచేస్తాయని వారి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలియ జేశారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి విద్యార్థులకు స్వీట్స్ పంచారు.ప్రధానోపాధ్యాయురాలు అయిన శోభా మిశ్రా క్రిస్మస్ కేక్‌ని కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ప్రతి ఒక్కరికి దేశ సమైక్యత భావనను తెలియ జేయడం లో వారి పాత్రని కొనియాడారు. ఇందులో పాఠశాల కో ఆర్డినేటర్స్ ఉష, సుమన్, దేవకీ లు, అడ్మిన్ బృందం పాల్గొని విద్యార్థులకు తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ సహోపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గలీలియా ప్రార్ధన మందిరంలో క్రిస్మెస్ వేడుకలు



**ముత్తుకూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ముత్తుకూరు గలీలియా ప్రార్ధన మందిరంలో బుధవారం క్రిస్మెస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, క్రిస్టియన్ సోదర సోదరమణులతో, చిన్నారులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, సర్వేపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు, గుంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరురూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ఎంతో ప్రఖ్యాత గాంచిన నెల్లూరు సంతపేట సెయింట్ జోసెఫ్స్ కెథెరెల్ చర్చ్‌లో రాత్రి 12 గంటలకు జరిగే ప్రత్యేక క్రిస్మస్ వేడుకలకు నగర నలు మూ లల నుంచి తరలి వచ్చిన వైఎస్ఆర్సిపి నాయకు లతో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఏసు క్రీస్తుకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తు ఆశీ స్సులు ప్రజలందరికి మెండుగా ఉండి వారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బిషప్ ఆశీర్వచనాలు అందు కున్నారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన కొండ్రెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్ పార్కు సమీపంలో నిర్వహించిన క్రిస్మస్ మహోత్సవ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా వెంగల్ రావు నగర్ పార్కు సమీపంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలోని పేద ప్రజలకు మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యతో కలిసి వస్త్రాలను ఆయన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ లోక రక్షకుడైన ఏసుప్రభువు శాంతి, కరుణ, ప్రేమ, సమాధానాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరు క్రీస్తుయేసు చూపించిన మంచి మార్గాలలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నరసింహులు గౌడ్, స్వర్ణ ప్రసాద్, కార్యా నవీన్, దార్ల రమేష్, మాలమహానాడు నెల్లూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షులు బల్లి వెంకయ్య, 32, 33వ డివిజన్స్ ప్రజలు పాల్గొన్నారు.

# పియస్ఆర్ హాస్పిటల్‌నందు అటల్ బీహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**కావలిరూరల్, డిసెంబర్25 ప్రభాతవార్త** భారత రత్న, భారతమాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బీహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రజావైద్యులు డాక్టర్ యన్ ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం కావలి పట్టణంలోని పియస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ హాస్పిటల్‌నందు అటల్ బీహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యన్ ప్రభాకర్‌నాయుడు మాటాడారు. మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి 1924 డిసెంబర్ 25వ తేదీన మద్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌నందు జన్మించి చిన్నతనం నుండే ఆర్‌యస్‌యస్‌లో పనిచేశారని తెలియచేశారు. 1977లో ఇందిరాగాంధి విధించిన ఎమర్జన్సీ సమయంల 24రోజులు జైలుజీవితం అనుభవించారని తెలియచేశారు. పాకిస్తాన్ సేనలతో పోరాడి బంగాదేశ్ ఆవిర్భావానికి దారులవేసిన నాటి ప్రధాని ఇందిరాగాంధీని వాజ్‌పేయి అప్పట్లో దుర్గాదేవితో పోల్చడం జరిగిందని తెలియచేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డునుకూడా అందుకోవడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్.మస్తాన్, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, నక్కా రాణి, కృష్ణవేణమ్మ, ఉదయకుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరూ క్రీస్తుమార్గంలో నడుస్తూ సాటిమనిషికి మేలుచేయాలి



**కావలిరూరల్, డిసెంబర్25 ప్రభాతవార్త** అందరూ క్రీస్తుమార్గంలో నడుస్తూ సాటిమనిషికి మేలుచేయాలని పాస్టర్ హోసన్న తెలియచేశారు. కావలి పట్టణం సంకులవారితోటలోని జీవముగల దేవుని ఆరాధన మంది రంనందు బుధవారం క్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్క రించుకుని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దైవజనులు హోసన్న ఉపన్యసించారు. క్రీస్తుతన జీవితంద్వారా నిరూపించిన ప్రేమమార్గంలో అందరూ నడుస్తూ సాటి మనిషికి మేలు చేయాలనితెలియచేశారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటుచేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలని తెలియచేశారు. యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగదినమని క్రి స్మస్ పర్వదినం సందర్భంగా సంఘసభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలుతెలియచేశారు.సంఘసభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ కానుకలు అందజేత



**ఉదయగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి చర్చిలో మండల టీడీపీ కన్వీనర్ బయన్న యాదవ్ బుధవారం క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ కానుక అందజేశారు. పండుగ శుభ సందర్భంగా నియోజకవర్గ క్రైస్తవ సోదరీ సోదరులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలియజేసి క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగల మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్నయాదవ్ ఆధ్వర్యంలో కొండాయపాలెం, వీరారెడ్డిపల్లి, దుర్గంపల్లి ఎస్సీ కాలనీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అంజదేసి స్వీట్ బాక్స్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా ప్రార్ధిస్తున్నానన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి తలుస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శాశ్వత ఎమ్మెల్యేగా నిలిచేందుకు ప్రతి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నరసింహులు, తుమ్మల కిరణ్ కుమార్, శివకృష్ణ యాదవ్, రామ్‌మోహన్, రామకృష్ణ, వెంగయ్య, చర్చిలోని సంఘ పెద్దలు, కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలోని అక్రమ కేసులు



**వెంకటాచలం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** 2019లో వైసీపీ పాలన మొదలైన నాటి నుండి టీడీపీనాయకులు కార్యకర్తల పై అనేక అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం జరిగిందని టీడీపీ నాయకులు సండి రమేష్ ఆరోపించారు.వెంకటాచలంలో టీడీపీ కార్యాలయంలో విలేకరులో సమావేశం నిర్వహించి మాట్లా డారు.నాపై మూడు అక్రమ కేసులు బనాయించి రౌడి షీటర్ నమోదు చేయించింది వాస్తవం కాదాని ప్రశ్నిం చారు మహిళ కు అన్యాయం జరిగితే అండగా నిలవాల్సిందిపోయి పోలీసులను రెవెన్యూ అధికారులను బెద రించడం ఎమిటని ప్రశ్నించారు.వైసీపీ పాలనలో జరిగిన పాపాలు నేడు శాపాలగా మారాయి అన్నా రు.గతంలో అవనీతికి పాల్పడిన వారిని ఎవ్వరిని ఉపేక్షించమన్నారు.గతంలో పాపాలు చేశారు కాబట్టి నేడు అనుభవించక తప్పదన్నారు అన్ని అక్రమాలు వెనికి తీసి న్యాయం జరిగె వరకు పోరాడతామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## నా చివరి రక్తపుబొట్టువరకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తా



**కావలిరూరల్, డిసెంబర్25 ప్రభాతవార్త** నా చివరి రక్తపుబొట్టువరకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ పేదప్రజలకు సేవచేస్తానని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.ఖాదర్‌బాషా తెలియచేశారు. కావలి పట్టణంలోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంనందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో బుధవారం సంస్థ గౌరవసభ్యులు షేక్.ఖాదర్‌బాషా, చాన్‌బేగం దంపతుల 50వ వివాహవార్షికోత్సవం సందర్భంగా భారీకేక్‌ను కట్‌చేసి వారిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్.ఖాదర్‌బాషా మాట్లాడారు. తనయొక్క 50వ పెళ్లిరోజుసందర్భంగా మమ్మల్ని ఘనంగా సత్కరించిన సంయుక్తసేవాసంస్థ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం అతిథులు మాట్లాడారు. ఖాదర్‌బాషా వసతిగృహ సంక్షేమాధికారిగా అంకితభావంతో విధులు నిర్వహించి అధికారుల మన్నలను పొందడం జరిగిందని తెలియచేశారు. ఉద్యోగ విరమణ తర్వాతకూడా స్వచ్ఛంద సంస్థలలో సేవలందిస్తూ సేవాభావంతో పనిచేస్తున్నారని తెలియచేశారు. రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు ఎంవి ప్రసాదరావు, సంస్థ సభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, రఘుకుమా ర్‌రెడ్డి, అజిత్‌బాబు, హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందరికి అండ టిడిపి సభ్యత్వ నమోదు



కలువాయి డిసెంబర్ 25ప్రభాతవార్త జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అందరికి అండగా ఉండేందుకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టడం జరిగిందని,పార్టీ మండల నాయకులు పెంచలకోన ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు చల్లా రఘురామిరెడ్డి తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ నేత్రత్వంలో ఇంటింటికి వెళ్ళి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం బజారు వీధిలో నిర్వహించారు. ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు కార్యమ్రం ద్వారా భీమా పథకానికి అర్హులుగా ఏర్పడి కుటుంబ సభ్యులకు చేయూత నివ్వడం జరుగుతుందని ఈ సందర్బంగా నాయకులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ యువత,నాయకులు పాల్గోన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో టిడిపి నాయకులు



**వింజమూరు, డిసెంబర్25,ప్రభాతవార్త:**వింజమూరు మండలంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని టిడిపి నేతలు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ట్రస్ట్ ద్వారా అందించిన స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. పలు చర్చిల్లో ప్రార్ధనల్లో పాల్గొన్నారు. జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, గూడా నరసారెడ్డి, దాట్ల రమణారెడ్డి, కంచర్ల శ్రీనివాసులు , కోడూరు నాగిరెడ్డి, దొరస్వామి నాయుడు, మాల్యాద్రి నాయుడు, పల్లా పురుషోత్తం, పల్లా కృష్ణయ్య, గుండుబోయిన మాధవ, డబ్బుగొట్టు హరిబాబు, నీలం వెంకటరత్నం, పల్లా మల్లిఖార్జున, దొరస్వామి నాయుడు, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు గంగపట్ల వెంగయ్య, ప్రేమదాస్ లు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభువు ప్రేమతోనే ప్రజలందరిని తన చెంతకు చేర్చుకున్నారన్నారు. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రేమను పంచాడన్నారు. నీవలెపొటి, తోటివారిని, శత్రువులను సైతం ప్రేమించాలని క్రీస్తు బోధించాడన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ క్రైస్తవ సోదరులకు ప్రతి ఏటా క్రిస్మస్ పర్వదినాన నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ మందిరాలకు స్వీటు,హాటును పంపడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారన్నారు. క్రైస్తవులపట్ల ఎమ్మెల్యేకు అపారమైన ప్రేమఉందన్నారు.టిడిపినాయకులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామివారికి నూతన కవచాలు బహూకరణ



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న స్వామివారికి ఆలూరు శ్రీహరిరెడ్డి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా పంచలోహాలతో తయారు చేసిన కవచాన్ని బుధవారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఆ కవచాలకు ప్రత్యేక అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజల అనంతరం ఈ కవచాలను స్వామివారికి అలంకరిం చారు. ఈ కవచాల్లో శ్రీహరిరెడ్డి ధర్మపత్ని రాధ,వారి కుమారులు భార్గవ్‌కృష్ణ,లక్ష్మీప్రసన్నకుమార్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## ప్రసన్నను అభినందించిన అశ్రిత్‌రెడ్డి



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** వైసీపీ విద్యార్థి విభాగం నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన అశ్రిత్‌రెడ్డి బుధవారం మాజీ మంత్రి , రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమాంరెడ్డిని కలిసి పూల మొక్కతో బహూకరించిధన్యవాదాలు తెలియ జేశారు.ఈ సందర్బంగా పార్టీకి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, తదితరులు ఉన్నారు.

## సౌర విద్యుత్‌పై వినియోగదారులు దృష్టి సారించాలి



**కోవూరు,డిసెంబరు 25ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సౌర విద్యుత్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి అన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకమైన దృష్టి సారించిందన్నారు. దీనికి సంబంధించి అన్ని ప్రాంతాల్లో తమ విద్యుత్ సిబ్బంది, అధికారుల సహకారంతో అవగాహన సదస్సులను నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ సౌర విద్యుత్ వలన వారికి విద్యుత్ ఆదా కావడమే కాకుండా ఆదాయంతో పాటు మెరుగైన విద్యుత్ సేవలు వారికి అందుతాయన్నారు. మూడు కిలోవాట్‌ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 1.90 లక్షలు ఖర్చు అయితే అందులో 78 వేలు రాయితీగా వస్తుందన్నారు. దీని వలన వాతావరణం కూడా ప్రశాంతంగా ఉండి ఇంధన వనరుల పరిరక్షణకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సౌర విద్యుత్ ప్రాజెక్టు ద్వారా నెలకు సుమారు 300పైగా యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉన్న ప్రాంతాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 2000 మందికి పైగా ఈ పథకంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మిగతా వర్గాల వారికి సంబంధించి 39 ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. త్వరలో వ్యవసాయ పంపు సెట్లు కూడా ఈ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని వలన రైతులకు ఎంతగానో ఉపయోగం కూడా ఉంటుందన్నారు. ఇటువంటి మంచి పథకాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. దీనికి సంబంధించి విద్యుత్ వినియోగదారులకు సందేహాలు ఉంటే స్థానికంగా ఉన్న మా శాఖ ఏఈలను కానీ, సిబ్బందిని కానీ సంప్రదించాలన్నారు.